**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27-04-2018.**

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన నిందితునకు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో **క్రైం.నెం.53/2017 సెక్షన్ 353 ఐ.పి.సి** కేసులో నిందితుడైన సితారా సెంటర్‌కు చెందిన వెన్నశెట్టి వెంకటేష్ (30) కు ఈ రోజు అనగా ది.27.04.2018న మొదటి స్పెషన్ మెజస్ట్రేట్ కోర్టు వారు నిందితులకు రూ.2,500 జరిమానా విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ సితారా సెంటర్‌లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న రాజమండ్రి ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన మాచగిరి సుబ్రహ్మణ్యేశ్వర రావు పోలీస్ కానిస్టేబుల్ నెంబర్ 1149 విజయవాడలో టరన్ బందోబస్తు డ్యూటీలు నిమిత్త ట్రాఫిక్ డ్యూటిని విజయవాడ సితారా సెంటర్‌లో చేస్తూఉండగా, వెన్నశెట్టి వెంకటేష్ ది.24.01.2017వ తేది సాయంత్రం 18.30 గంటల సమయంలో డ్రూఫిక్ డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్ 1149ను దుర్భాషలాడుతూ తన విధలకు ఆటంకం కలిగించి షర్టు కాలర్ పట్టుకుని కానిస్టేబుల్‌న్ రోడ్డుపై పడవేసి మొఖంపై గుద్దడం జరిగింది. ఈ క్రమంలో భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వి.శ్రీనివాసరావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన వెన్నశెట్టి వెంకటేష్ తను చేసిన నేరమును ఒప్పుకున్నందున మొదటి స్పెషల్ మెజస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీ రమేష్ బాబు గారు ఈ రోజు అనగా ది.27.04.2018న నిందితునకు రూ.2,500 జరిమానా విదించడం జరిగింది.

---xx---